## కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక :

ఆర్మూర్, అక్టోబర్ 27 (ప్రభాతవార్త): ఆర్మూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నాలుగు రోజులపాటు జరిగిన జోనల్‌లెవల్ ఇంటర్‌స్కూల్ టోర్నమెంట్ కబడ్డీలో నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్టు పి.ఇ.టి హన్మంతు, నిర్వాహక కన్వీనర్ ఎం. నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

బాలుర సీనియర్ కబడ్డీ జట్టుకు జి. కిషన్, అశోక్, రవి, బాలుర జూనియర్స్ కబడ్డీ జట్టుకు రహమాన్, బాలికల సీనియర్ కబడ్డీ జట్టుకు ఆశ, సంధ్య మరియు బాలికల జూనియర్ కబడ్డీ జట్టుకు విద్య ఆర్మూర్ విజయ్ హైస్కూల్ నుండి ఎంపికైనట్లు తెలిపారు.

**వార్త**

**తేదీ: 28-10-1998**

**9/98**

## విద్యారంగ అభివృద్ధే లక్ష్యంగా......

**చెలి**



చిన్న పరిశ్రమల స్థాపనలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తగా ఎంపికైన ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి. అమృతలత 'చెలి' ప్రతినిధితో మాట్లాడారు. జిల్లాలోని విద్యారంగం గురించి సంభాషించారు. ఆమె కేవలం విద్యారంగానికే పరిమితం కాకుండా జిల్లా పరిశ్రమల కేంద్రం వారి ఆర్థిక సహకారంతో అమృతా ఆఫ్‌సెట్ ప్రింటర్స్ ను స్థాపించారు. ఈ యూనిట్‌ను విజయవంతంగా నడపడం పట్ల అధికారులు సంతృప్తి చెందారు. అవార్డు ప్రకటించారు. నవంబర్ 2వ తేదీ సాయంత్రం 4 గంటలకు రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు.

నిజామాబాద్ జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తున్న వారి జాబితాలో మొదట వినిపించే పేరు అమృతలతదే. ఆమె ప్రారంభించిన విద్యా సంస్థలు లతల్లాగా అల్లుకు పోతున్నాయి. కే.జీ నుండి పీ.జీ. వరకు అన్ని కోర్సుల్లో జిల్లాలో విద్య వేళ్లూనుకోవాలన్నదే ఆమె తపన. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు బయటి ప్రాంతాలకు వెళ్ళి ఇబ్బందుల పాలు కాకుండా ఉండాలనేదే అమృతలత భావన. 1980లో ఆర్మూర్‌లో ఆమె మొదటిసారిగా ప్రైవేటు స్కూలు ప్రారంభించారు. అదేస్కూలును తరువాతి సంవత్సరంలో నిజామాబాద్‌లో నెలకొల్పారు. ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీలో 20 మంది మహిళలుండడం మరో విశేషం.

ఈ సంస్థలో ప్రభాదేవి, వసంత, సుజాత, కవిత, తారా తదితర మహిళా విద్యావేత్తలు అమృతలత పనిలో చేదోడు వాదోడుగా ఉంటున్నారు. ఇటీవల ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు కొంత మంది చొరవ తీసుకొని ప్రయివేట్ రంగంలో ఒక ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించారు. నిజామాబాద్ సమీపంలో మాణిక్‌బండార్‌లో విశాలమైన భవనాన్ని నిర్మించారు. ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులను బోధిస్తున్నారు. 380 మంది విద్యార్థినీ విద్యార్థులు చదుకుంటున్నారు. ఇంజనీరింగ్ కళాశాలలకు సంబంధించి 24 మంది డైరెక్టర్లున్న కమిటీకి అమృతలత కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరైన విద్య లభించడం లేదనే ఉద్దేశ్యంతోనే తాను ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రైవేట్ పాఠశాల నెలకొల్పాననీ, ప్రపంచంలోని ఏ మూలకి వెళ్ళినా ఆంగ్లభాష మాట్లాడుతారు కాబట్టి ఆ భాషలోనే తరగతులు ప్రారంభించామని అన్నారు. ఉన్నత విద్యాభ్యాసం చేసిన అమృతలత పుట్టిందీ, పెరిగిందీ జక్రాన్‌పల్లి మండల కేంద్రం. ప్రస్తుత నివాసం ఆర్మూర్.

**వార్త**

**తేదీ 31-10-1998**

**10/98**

## స్త్రీలు ఝాన్సీ రాణీని ఆదర్శంగా తీసుకోవాలి :

ఆర్మూర్: నవంబర్ 15 (ప్రభాతవార్త): ఆడది వంట ఇంటి కుందేలు కాదని నిరూపించిన ఝాన్సీరాణీని ఆదర్శంగా తీసుకోవాలని 'ది బెస్ట్ అవుట్ స్టాండింగ్ విమన్ ఎంటర్ ప్రెన్యూర్' అవార్డు గ్రహీత అమృతలత విజ్ఞప్తి చేశారు. ఆర్మూర్ గ్రామ పంచాయితీలోని రాజీవ్ మెమోరియల్ హాల్‌లో ఎబివిపి నగర్ అధ్యక్షుడు వెంకటరమణాచారి అధ్యక్షతన జరిగిన ఝాన్సీ రాణి జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై అమృతలత ప్రసంగించారు. జ్ఞానం, శీలం, ఏకత అనే మూడు సూత్రాలను పాటించిన విద్యార్థులు ఉత్తీర్ణులు కావడానికి విద్యనభ్యసించకుండా విజ్ఞానం సంపాదించుకోవాలని కోరారు. విద్యార్థులు పోటీలు నిర్వహించిన వారిలో దాగిన నైపుణ్యం వెలికి తీయడం పట్ల లత హర్షం వ్యక్తం చేశారు.

**వార్త**

**తేదీ: 16-11-1998**

**11/98**

## ప్రైవేట్ విద్యాలయాల పనితీరు భేష్:

ఆర్మూర్, డిసెంబర్ 6 (ప్రభాతవార్త): విద్యా ప్రమాణాలు పెంచడానికి ప్రైవేట్ విద్యా సంస్థలు ఎంతో కృషి చేస్తున్నాయని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి డాక్టర్ వేణుగోపాల్‌చారి అన్నారు. ఆర్మూర్ విజయ్ పబ్లిక్ స్కూల్ పద్దెనిమిదవ వార్షికోత్సవ కార్యక్రమానికి డాక్టర్ వేణు గోపాలచారి ముఖ్య అతిథిగా హాజరు కాగా మాజీ మంత్రి సంతోష్‌రెడ్డి సభకు అధ్యక్షత వహించారు. క్రమశిక్షణతో విద్యా బోధన చేస్తూ విద్యార్థులను బావి పౌరులుగా తీర్చిదిద్దుతున్న విజయ్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల కంటే మెరుగైన విద్యా బోధన చేయడంలో ప్రైవేట్ విద్యాలయాలు తెలంగాణా జిల్లాల్లోని నిజామాబాద్, కరీంనగర్ ముందంజలో ఉన్నాయని ఆయన చెప్పారు. ............ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొన్న నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగాన్ని వ్యాపార పరంగా చూడకుండా ఉత్తమ విద్యా బోధన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపకురాలు అమృతలత, వ్యాపారవేత్త రాజారెడ్డి, స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**వార్త**

**తేదీ: 7-12-1998**

**12/98**



నాతో వస్తారా షికారుకి ?



Smt. Amrutha Latha receiving 'THE BEST OUT STANDING WOMAN ENTREPRENEUR' Award from Hon'ble Chief Minister of A.P. Sri N. Chandra Babu Naidu - (1997-98)